
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
సోమవారం 3 మార్చి 2025



# ఉప రాష్ట్రపతి ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించిన

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి..ఆదివారం కంది ఐ ఐ టి లో విద్యార్థులు , టీచింగ్ సిబ్బంది తో మాట్లాడిన ఉప రాష్ట్రపతి జగదీష్ దన్కర్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పర్యవేక్షించారు.ఉప రాష్ట్రపతి మినెట్ టు మినట్ కార్యక్రమాన్ని క్రమశిక్షణగా నడిపించారు. ఐఐటి లో ప్రవేశం ,గౌరవ వందనం , మొక్కలు నాటడం ,సన్మానం,ఉపన్యాసం,లాంటి పలు కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు.కార్యక్రమం లో ఎలాంటి అసౌకర్యాలు,లోటు పాట్లు లేకుండా నడిపించారు. ఉప రాష్ట్రపతి పర్యటన విజయవంతం చేసిన వారికి అభినందనలు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు. కంది ఐఐటి లో ఉప రాష్ట్రపతి పర్యటన.విజయవంతం చేసిన అధికారులకు , అనదికారులకు, పోలీస్ సిబ్బందికి , అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలిపారు.

# ఎక్స్ప్రెస్ హైవే విస్తరణలో నాణ్యత లోపం



మిగతా 4లో

# భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీ పడాలి

## : ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్





మిగతా 5లో

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉత్కంఠ..

## నేడే ఓట్ల లెక్కింపు..

## హెూరాహెూరీ పోటీ..

## గెలుపు ఎవరిది?







మిగతా 4లో

### వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్.పి సంజీవ రెడ్డి



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ పరిధిలోని మర్డి తండకు చెందిన రామ్ సింగ్ కూతురు వివాహ వేడుకకు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట న్యాయవాది సంగన్నా రాపర్తి రవి, శ్రీకాంత్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి వివాహ మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది ఆ కార్యక్రమానికి ఆదివారం హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ కౌన్సిలర్ వివేకానంద న్యాయవాది సంఘం బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత డెర్మాటలజీ ఈఎన్‌టీ వైద్య శిబిరానికి విశేష స్పందన

- మరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలు : డైరెక్టర్ కమలాకర్.
- నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యం : సిఇఓ డా.యోబు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సమాజంలోని నిరుపేదలకు అతి తక్కువ ఖర్చులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం అభినందనీయమని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ అన్నారు. కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని రాందేవ్ రావు ఆసుపత్రిలో ఆదివారం నిర్వహించిన ఉచిత డెర్మాటలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అతి తక్కువ వైద్య ఖర్చులతో సమాజానికి సేవ అందిస్తున్న రాందేవ్ రావ్ ఆసుపత్రి యాజమాన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ స్థానికుల అభ్యర్ధన మేరకు ఆసుపత్రిలోని మరిన్ని విభాగాలతో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. పేదలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించడమే ఆసుపత్రి ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడంలో రాందేవ్ రావు ఆసుపత్రి ఎప్పుడు ముందుంటుందన్నారు. ఆదివారం ఆసుపత్రిలో నిర్వహించిన డెర్మాటలజీ ఈఎన్ టీ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 500 మంది రోగులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నా రన్నారు. ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, విక్రందేవ్ రావు,మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణ రావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి స్థానికల నుండి విశేష స్పందన లభించిందన్నారు. ఈ వైద్య శిబిరంలో చెవి నొప్పి, వినికిడి సమస్య, చెవి నుంచి ద్రవం విడుదల, తల తిరగడం, ముక్కు ముసుకుపోవడం, ముక్కు నుండి రక్తం కారుట, ముక్కు నొప్పి, గొంతు నొప్పి, దగ్గు, చేడు శ్వాస, అలర్జీలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈఎన్ టి సర్జన్స్ డాక్టర్.శ్వేత, డాక్టర్ లావణ్యలు ఈ వైద్య శిభిరాన్నిపర్యవేక్షించారన్నారు. డాక్టర్ల సలహామేరకు అవసరమైన వారి కు సిటి స్కాన్ వేయి రూపాయలకు, ఎంఆర్ఐ స్కాన్ రూ.2 వేలకే చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరీక్షలతో పాటు మొటిమలు, బొల్లి మచ్చలు, మంగు మచ్చలు, గజ్జి, తామర, ఇతర మచ్చలు, దురదలు, దద్దుర్లు,అలర్జీలు, జుట్టు రాలడం, బట్ట తల, చుండ్రు, పేను కొరకడం, గోరుచుట్లు ఇన్ఫెక్షన్ లకు కూడా పరీక్షలు చేయడం జరిగిందన్నారు.డాక్టర్లు సి.స్వాతి, డాక్టర్. కె. శ్రీహర్ష ల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. డాక్టర్ల సలహామేరకు రోగులకు సిబిపి, ఏఈసి, ఐజిఈ, ఎనిమియా ప్రొఫైల్, పిటీఏ, ఐ ఎం పి, ఓఏఈ వైద్య పరీక్షలను ఉచితంగా చేశామన్నారు. వినికిడి పరికరాల కొనుగోలు చేసే రోగులకు ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న డిఎంఓ లకు, అడ్మిన్ మేనేజర్లకు, పారా మెడికల్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు ప్రారంభానికి చర్యలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వివిధ కాలనీ లలో పెండింగ్ లో ఉన్న రోడ్డు, డ్రైనేజీ, కమ్యూనిటి హాల్ తదితర అభివృద్ధి పనులు ప్రారంభానికి సత్వర చర్యలు తీసుకుంటాన ని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ హనుమాన్ నగర్ కాలనీల ప్రజలు కార్పొరేటర్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ కాలనీలలో ఇంకా పెండింగ్ లో ఉన్న కమ్యూనిటీ హాల్, రోడ్డు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. దీనికి కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి,అధికారులతో మాట్లాడి, ఆయా పనులు సాధ్యమైనంత త్వరగా చేపట్టేలా తగు చర్యలు తీసుకుం టానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబు, కిషోర్,సయ్యద్ అక్తర్,కాలనీల ప్రతినిధులు నర్సింగ్ రావు, మాధవన్, అంజయ్య, ముత్యాలు, ఉమా, కుమార్, సత్యప్రకాష్, రామకృష్ణ,పాల్, అనసూయ, శ్యామల,మునమ్మ, లక్ష్మి, విజయ,భారతి తదితరులు పాల్గొన్నారు

## మాతృ శ్రీ నగర్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో.....

# ఉత్సాహంగా 5కె రన్

### పాల్గొన్న పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్ఎస్‌కె ప్రసాద్




మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్ కాలనీలో మాతృ శ్రీ నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో %వీ=ఔూ 4ష్ట్ర% ఎడిషన్ 5%ఖ% రన్ నిర్వహించారు. ఈ మారథాన్ లో మాజీ భారత అంతర్జాతీయ క్రికెటర్ మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ ఎమ్ ఎస్ కె ప్రసాద్,పిఎసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పాల్గొని 5%ఖ% రన్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో శారీరక శ్రమ ఎంతో అవసరం అని గుర్తు చేయడం ఈ రన్ ఎంతగానో తోడ్పడుతుందని ఎంతో మందికి స్ఫూర్తి గా నిలుస్తుందని అన్నారు. వృద్ధులు ,యువత , చిన్న పిల్లలు పాల్గొనడం సంతోషమని , ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించాలని, శారీరక శ్రమ వలన మానసిక ఉల్లాసం ,ప్రశాంతత చేకూరుతుందని, పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాతృ శ్రీ నగర్ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అధికారికంగా భక్త రామదాసు

# జయంతి ఉత్సవాలు



ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : కళలను కళాకారులను చిత్తశుద్ధితో ప్రోత్సహిస్తున్న ప్రజా ప్రభుత్వం మనదని, ఇకపై ప్రతి యేటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భక్త రామదాసు గా పిలవబడే కంచర్ల గోపన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. రానున్న ఉగాది పండుగ రోజున గద్దర్ తెలంగాణ సినిమా అవార్డుల ప్రదానోత్సవం జరగనున్నదని ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం ఎల్.బి.ఇండోర్ స్టేడియంలో శ్రీ భక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమం రోడ్లు భవనాల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించార గత దశాబ్ద కాలపు ప్రభుత్వంలో కళాకారులకు ప్రోత్సాహమే లేదని, ప్రతి యేటా ఇవ్వాల్సిన నంది అవార్డులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారని మల్లు భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంగా గద్దర్ అవార్డులను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. అలేఖ్య పుంజాల విజ్ఞప్తి మేరకు నాటక రంగంలో రాణిస్తున్న కళాకారులను కూడా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. నంది నాటకోత్సవాల మాదిరిగా ప్రతి యేటా రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరచిన కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

## గుర్నాథమ్ చెరువు సుందరీకరణ పనుల పరిశీలన





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని చెరువులను సుందరీకరిస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని గుర్నాథం చెరువు సుందరీకరణ పనులను నెక్సస్ సెలెక్ట్ మాల్స్ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు.ఎన్నో ఏండ్ల సమస్యలు తీరుతాయని సీఎస్ఆర్ ఫండ్స్ వల్ల స్వచ్ఛమైన మంచినీటి చెరువుగా మారనుందని తెలిపారు.నెక్సస్ సెలెక్ట్ మాల్స్ అధికారులు మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.చెరువు ల చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెరువులను సంరక్షిస్తామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీ సంస్థ నాయకులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు .



అభిషేక్ మరియు లిఖిత రెండవ వివాహ వార్షికోత్సవం సందర్భంగా – డాక్టర్ శివలాల్ కాంగ్రెస్

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉత్కంఠ..

## నేడే ఓట్ల లెక్కింపు.. హోరాహోరీ పోటీ.. గెలుపు ఎవరిది?







తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు భారీ ఉత్కంఠ నడుమ ముగిశాయి. ముఖ్యంగా కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఎన్నికలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు బీఎస్పీ మద్దతుతో బరిలో నిలిచిన అభ్యర్థి మధ్యే ప్రధాన పోటీ నెలకొనడంతో గెలుపు ఎవరిదన్నది హాట్ టాపిక్గా మారింది. ఈ ఎన్నికల ప్రభావం సదరు రాజకీయ పార్టీల భవితవ్యంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా పడనుండటంతో అన్ని రాజకీయ వర్గాలూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. మేధావులు, విద్యావంతులైన పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవడంతో ఈ ఫలితాలు ఏ రీతిలో ఉంటాయనేది ఆసక్తిగా మారింది. ఇంతకు మునుపెన్నడూ లేనంత ప్రాధాన్యత సంతరించుకున్న ఈ ఎన్నికల్లో బీసీ వాదన గట్టిగా వినిపించడం గమనార్హం. ఇది ఓటర్ల నిర్ణయంపై ఏ మేరకు ప్రభావం చూపిస్తుందనేది వేచి చూడాల్సిన అంశంగా మారింది. ముఖ్యంగా యువ పట్టభద్రుల్లో రాజకీయ చైతన్యం పెరుగుతుండటంతో వారి ఓటింగ్ రుసుము కూడా గణనీయంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ హోరాహోరీ ఎన్నికల పోరులో చివరి మెట్టుపై ఎవరు పైచేయి సాధిస్తారనేదానిపై ఇంకా స్పష్టత రాకపోయినా, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఆసక్తిగా మారనుంది. ఈ ఎన్నికలు తెలంగాణ రాజకీయ సమీకరణాలను ఎంతవరకు ప్రభావితం చేస్తాయనేది త్వరలోనే తేలనుంది.

# ఎక్స్ప్రెస్ హైవే విస్తరణలో నాణ్యత లోపం

● డ్రైనేజ్ సిస్టంలో క్యూరింగ్ లేకపోవడం ప్రమాదకరం ● హెచ్చరికలు లేకపోవడం ఆందోళనకరం

● విజిలెన్స్ అధికారులు విచారణ జరిపించాలి - ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి శ్రీధర్ మహేంద్ర

కంది మేజర్ న్యూస్.... హైవే విస్తరణ పనుల్లో నాణ్యత సమస్యలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. రహదారి విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న అండర్గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్లో సిమెంట్ బిల్లులకు తగిన క్యూరింగ్ నిర్వహించడం లేదని, పైకప్పులు కూలిపోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు తక్షణమే విచారణ జరిపించాలని ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి శ్రీధర్ మహేంద్ర డిమాండ్ చేశారు.

**డ్రైనేజ్ పనుల్లో నిర్లక్ష్యం – పర్యవేక్షణ లోపం** కంది శివారులో నిర్మిస్తున్న అండర్గ్రౌండ్ డ్రైనేజ్ పైకప్పు అకస్మాత్తుగా కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ, ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర ప్రమాదాలు జరుగవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సిమెంట్ పనులకు తగిన క్యూరింగ్ చేపట్టకపోవడం, నేషనల్ హైవే అధికారులు సమర్థవంతమైన పర్యవేక్షణ చేయకపోవడం ఈ ఘటనలకు కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్రమాద సూచనలు – నిర్లక్ష్య వైఖరి** హైవే విస్తరణ పనుల్లో అనేక చోట్ల నాణ్యత లోపించడంతో కల్వర్టులు నిర్మాణ దశలోనే కూలిపోతున్నాయి. మరింత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, ఇలాంటి ఘటనా స్థలాల్లో ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేదా రక్షణా చర్యలు తీసుకోకుండా పనులు నిర్లక్ష్యంగా కొనసాగుతున్నాయి. హైవే పనులు ఇలాగే కొనసాగితే వాహనదారులకు ఇది ముప్పుగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి** ఈ వ్యవహారంపై శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ మాణిక్యం మాట్లాడుతూ, పనుల్లో నాణ్యత పాటించని కాంట్రాక్టర్లు, ఇంజినీర్లపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నేషనల్ హైవే విభాగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుందని, ఉన్నతాధికారులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకుని నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలని కోరారు.





**ప్రభుత్వ జోక్యం తప్పనిసరి** ప్రజల భద్రతే అత్యంత ప్రాధాన్యం పొందాల్సిన తరుణంలో, హైవే విస్తరణ పనుల్లో నిర్లక్ష్యం పెరుగుతుండడం బాధాకరమని ఫోరం ఫర్ బెటర్ నాయకులు అన్నారు. ఈ పనులపై సమగ్ర విచారణ చేపట్టి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

**హైవే పనులపై ప్రజల్లో ఆందోళన** వాహనదారుల ప్రయాణ భద్రతకు ప్రాధాన్యం కల్పించి, తక్షణమే ఈ పనులను పర్యవేక్షించాలని, లేని పక్షంలో రహదారి ప్రమాదాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హైవే విస్తరణ పనులపై ప్రభుత్వ అధికారులు, విజిలెన్స్ విభాగం స్పందించి, సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### మంద కృష్ణ మాదిగను భీహెచ్ఈఎల్ యూనిట్కి చెందిన తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు



రామచంద్రపురం మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటుచేసి ముప్పై ఏళ్ల ఉద్యమ చరిత్రలో ఎన్నో ఫలితాలను సాధించిన సందర్బంగ పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు దేవేందర్ తో మంద కృష్ణ మాదిగ ను కలవడం జరిగినది. ఈ సందర్బంగ భీహెచ్ ఈ ఎల్ మాదిగ ఉద్యోగుల సంక్షేమం , ఎదుర్కొంటున్న సమస్యల పట్ల మందకృష్ణ మాదిగ వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనిట్ లో ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను అధ్యక్షుడు సురేందర్ వివరించారు. ఎలాంటి సమస్యలు ఉన్న అండగా ఉంటానని మంద కృష్ణ మాదిగ హామి ఇచ్చారు.

# విఠలేశ్వరున్నీ దర్శించుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నగల్ గిద్ద మండల పరిధిలోని ఏనాక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన విఠలేశ్వర మందిరంలో ఆదివారం సప్తహ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆయనకే ప్రజలు ఎల్లప్పుడు బాగుండాలని ఆ విఠలేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ని సన్మానించారు ఈ కార్యక్రమంలో వారి వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి విఠల్ రెడ్డి మాజీ ఎంపిటిసి నర్సప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి న్యాయవాది సంగన్న తాజా మాజీ సర్పంచ్ గుండె రావు పాటిల్, మల్ల రెడ్డి, రాజు రెడ్డి, విఠల్, సంజీవ రెడ్డి, మారుతి, అనిల్ రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో

## పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ బోర్గి మరియు విఠల్ వాడి గ్రామ శివారులో ఆదివారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనీ ఆ భగవంతునికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు తీసుకొని నారాయ–ణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు విఠల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ బాబు పటేల్ మల్లరెడ్డి ప్రళద్ రావు జగదీష్ బి.రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.



# భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీ పడాలి


## : ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... భారతదేశం ఆవిష్కరణల కేంద్రమై మారాలని, భారత కంపెనీలు గ్లోబల్ లీడర్లతో పోటీ పడాలని భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధనకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా కంది లోని ఐఐటీ హైదరాబాద్ను సందర్శించిన ఆయన, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా "ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా ఒక





మొక్కను నాటిన ఉపరాష్ట్రపతి, అనంతరం విద్యార్థులకు ఉద్దేశించి ప్రసంగించారు. దేశ అభివృద్ధికి సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలపై పెట్టుబడులు పెట్టడం కీలకమని సూచించారు. భారత కంపెనీలు ప్రపంచ స్థాయిలో నిలబడాలంటే కొత్త ఆవిష్కరణలు, పరిశోధనలు, తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులు అభివృద్ధి చేయడం అవసరం అని తెలిపారు.

**ఐఐటీ హైదరాబాద్ విశేష అభివృద్ధి**

ఐఐటీ హైదరాబాద్ సాంకేతికత, పరిశోధన రంగాల్లో విశేష ప్రగతి సాధించినందుకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఈ విద్యాసంస్థ భారత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషిస్తోందని చెప్పారు. దేశాన్ని ముందుకు నడిపించే ప్రతిభావంతులైన ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, నాయకులను తయారు చేయడంలో ఐఐటీలు కీలకమని ఆయన పేర్కొన్నారు.

**అధ్యాపకుల అంకితభావం ముఖ్యం**

ఒక విద్యాసంస్థ విజయాన్ని నిర్ణయించేది ఆ స్థావరాలు కాదు, అధ్యాపకుల అంకితభావం అని స్పష్టం చేశారు. ఐఐటీ హైదరాబాద్లోని 300 మంది ప్రతిభాశాలి అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులు భవిష్యత్ భారత నిర్మాణంలో సృజనాత్మకత, పరిశోధనపై దృష్టి పెట్టాలని సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఐఐటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్ చైర్మన్ బివి మోహన్ రెడ్డి, ఐఐటీ డైరెక్టర్ బీ.ఎస్. మూర్తి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# గతంలో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం

- రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి.
- రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇండ్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

సంగారెడ్డి మేజర్ న్యూస్: రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని లబ్ధిదారులకు గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వం అయినా లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం, యాదగిరి అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గృహకల్ప లబ్ధిదారుల సమావేశం సుందరయ్య భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూలి 2009 సం,, లో రాజీవ్ గృహకల్ప ఇండ్ల కోసం 216 మంది లబ్ధిదారులు అప్పై చేసుకోవడం జరిగింది అప్పులు చేసి బంగారం తాకట్టు పెట్టి 49000 రాష్ట్ర ప్రభుత్వానికి కట్టడం జరిగింది అనేక సంవత్సరాలు గడిచిన లబ్ధిదారులకు మాత్రం రాజీవ్ గృహకల్ప ఇల్లు మంజూరు చేయకపోవడం తో చాలా దారుణం అని అన్నారు పెరుగుతున్న ధరలతో ఇంటి అద్దెలు పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక లబ్ధిదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు ఎక్కడైనా తలదాచుకోవడానికి సొంత స్థలం ఉండాలని ఆశ ఉంటది కానీ ప్రభుత్వ మాత్రం ఇలా చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఉమ్మడి రాష్ట్రంలో ఇంటి స్థలం కోసం



అప్పటిన్న రాష్ట్ర ప్రభుత్వానికి డబ్బులు కట్టడం జరిగింది రాష్ట్రం విడిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ గృహకల్పలో లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఈ ప్రభుత్వమైనా రాజీవ్ ధృవకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేసిందని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి రాజీ గృహకల్ప లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారుద. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప లబ్ధిదారులు రాము రాజు మహేష్ పద్మమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నస్కల్ రోడ్డు పనులు ప్రారంభం

రామాయంపేట మేజర్ న్యూస్ : హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు నిజాంపేట మండల కేంద్రం నుండి నస్కల్,రాంపూర్, నందగోకుల్,చల్మెడ, గ్రామాలకు రోడ్డు పనుల నిమిత్తం కంకర పోసి సంవత్సరం గడుస్తున్నప్పటికీ రోడ్డు పనులు ప్రారంభించకపోవడంతో గ్రామస్తులు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. దీంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు, ల చొరవతో రిలే నిరాహార దీక్షలు విరమింపజేసి 15 రోజుల్లోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని గ్రామస్తులకు నచ్చజెప్పి రిలే నిరాహార దీక్ష విరమింప చేశారు. రోడ్డు పనుల కొరకై ఇచ్చిన మాట కట్టుబడి ఉండి రోడ్డు పనులు ప్రారంభించడంతో మండల కాంగ్రెస్ నాయకులు ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల సంక్షేమం కోసం అని నిత్యం పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. నస్కల్ రోడ్డు విషయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రోడ్డు పనులకు కృషి చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు



మైనంపల్లి హనుమంతరావు, లకు ఇరు గ్రామాల ప్రజల తరఫున మండల కాంగ్రెస్ నాయకుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, మాజీ ఎంపీపీ దేశెటి సిద్ధ రాములు,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,ముత్యాల సత్యనారాయణ రెడ్డి,పంజా మహేందర్,నసీరుద్దీన్, బక్కన్న గారి లింగం గౌడ్,సరాఫ్ యాదగిరి, మధుసూదన్ రెడ్డి, కొమ్మాట బాబు, లక్ష్మా గౌడ్,వినోద్ నాయక్,వెంకటేష్ గౌడ్, రాజిరెడ్డి,రాజేందర్ గౌడ్, దేశెట్టి లింగం,లక్ష్మణ్ గౌడ్,సులేమాన్,మెట్టు వెంకట్, గందే రాములు,రవినాయక్,శ్రీకాంత్ గౌడ్, సామల మహేష్,బాబు,లాయర్ తాడెం వెంకట్, బాగులు గౌడ్,ఎల్లం యాదవ్, దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

## హాజరైన నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి




పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట పట్టణ శివారులోని కట్ట మైసమ్మ గురుపాదుగుట్ట శివాలయం ఆవరణలో ఆదివారం భ్రమరాంబ మల్లికార్జున స్వామిల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో.. మంగళ వాయిద్యాల మధ్య స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.. ఈ కళ్యాణ మహోత్సవానికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. కళ్యాణ మండపాన్ని వివిధ రకాల పూలతో.. అరటి మెట్టెలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.. భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవ విగ్రహాలకు వేద బ్రాహ్మణ పండితుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు...

**ఘనంగా బండ్ల ఊరేగింపు**

గురుపాలగుట్ట శివాలయం జాతర ఉత్సవాలు భాగంగా ఆదివారం సాయంత్రం ఆలయం చుట్టూ ఎడ్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు.. ఎద్దుల పండ్లను చీరలు రవికలు. దేవత మూర్తులు చిత్రపటాలతో.. మామిడి కొమ్మలతో వేప కొమ్మలతో సర్వాంగ సుందరంగా అలంకరించి శివాలయం చుట్టూ ప్రదక్షిణాలు చేయించారు.. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ బృందం ఆయా గ్రామాల గ్రామస్తులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన నామకరణ మహోత్సవంలో

## పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ సిద్ధంగిర్గా గ్రామనికి చెందిన అనిల్ మల్గొండ కుమారుడి నామకరణ వేడుకల్లో ఆదివారం పాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు పాటిల్ మల్గొండ బి.రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో రెండు దుడ్డేల మృత్యువాత

మద్దూరు/మేజర్ న్యూస్: కుక్కల దాడిలో రెండు దుడ్డేలు మృత్యువాత పడిన సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కర్రే స్వామి తన వ్యవసాయ బావి వద్ద తన పశువులపాకలో రోజు మాదిరిగా కట్టేసి ఇంటికి రాగా మరుసటి రోజు తెల్లవారుజామున వెళ్లి చూసేసరికి దుడ్డెలపై కుక్కలు దాడి చేయడంతో మృత్యువాత పడి ఉన్నాయి. ఈ సంఘటనలో బాధిత రైతు స్వామి కి సుమారు 20వేల రూపాయల నష్టం వాటిల్లింది. వీధి కుక్కలు గ్రామంలో స్వైర విహారం చేస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల్ పరిధిలోని మోగ్దూంపూర్ గ్రామనికి చెందిన ప్రతాప్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



కల్హేర్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండల్ మార్డి గ్రామ పరిధిలోని తాండాకు చెందిన తాజా మాజీ ఎంపీపీ రామ్ సింగ్ కూతురు వివాహాలు వేడుకకు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి టిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై భారం, సంపన్నులకు అనుకూలం కేంద్ర బడ్జెట్

**- కార్మిక వ్యతిరేక కోడ్ లను రద్దు చేయాలి - సిఐటియు దేశవ్యాప్త ఉద్యమం : సీఐటీయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్**



గజ్వేల్ మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నులకు అనుకూలంగా, కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్ అని, కార్మికులకు నష్టం చేసి, పరిశ్రమ యజమాన్యాలకు అనుకూలంగా కార్మిక కోడ్లను తయారు చేసిందని, వెంటనే రద్దు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, యూనియన్ అధ్యక్షులు జొన్నలగడ్డ మల్లికార్జున్ డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ రానే బ్రేక్ లైనింగ్ యూనియన్ సిఐటియు సర్వసభ్య సమావేశం ఉప ప్రధాన కార్యదర్శి బండ్ల స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జొన్నలగడ్డ మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య మధ్యతరగతి ప్రజలపై 30 శాతం పన్నులు భారం వేసి నడ్డి విరుస్తుందని, కార్పొరేట్ సంపన్నులపై 32 శాతం ఉన్న 22 శాతానికి కుదించిందని విమర్శించారు. సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ రూపకల్పన చేసిందని, కార్మిక రంగానికి 3500 కోట్లు, ఉపాధి హామీ కార్మికులకు 80 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయింపులు చేసిందని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తూ వేలకోట్ల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే కార్మిక కోడులు కార్మికులందరికీ నష్టం చేస్తాయని పని గంటల పెంపుదలతో పాటు వేతనాలు, సంక్షేమ పథకాలు, కార్మిక హక్కులు నిర్వీర్యం అవుతాయని అన్నారు. పరిశ్రమల్లో యూనియన్ లేకుండా చేయడం, కార్మికులందరిని బానిసలుగా మార్చే విధంగా కోడ్ లు రూపొందించడం జరిగిందని అన్నారు. కార్మికుల భద్రత, వేతన తనిఖీలు చేసే అధికారులను తొలగించడం జరిగిందని, యజమానులకు అనుకూలంగా సొంత నిర్ణయాలు లేకుండా అధికారి ఉండాలని రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో అనేక రంగాల్లో 12 గంటల పని అమలు జరుగుతుందని, కనీస వేతనాలు ఈఎస్ఐ,పిఎఫ్ చట్టపరమైన సౌకర్యాలు అమలుకు నోచుకోవడం లేదని భవిష్యత్తులో కార్మిక వర్గానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు. యజమాన్యాలు ఇష్టను సారంగా పరిశ్రమ మూసేస్తూ అక్రమ లాకౌట్ ప్రకటిస్తున్నారని దీంతో కార్మిక వర్గం ప్రమాదంలో ఉందని అన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటామని కార్మిక కోడులకు వ్యతిరేకంగా భవిష్యత్తులో దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని కార్మిక వర్గమంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో కనీస వేతనాలు 26 వేలు రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. సిఐటియు సిద్దిపేట జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధాలపై పోరాటం చేయాలని కార్మికులంతా ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, యూనియన్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, యూనియన్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రంగారెడ్డి, స్వామి, శ్రీనివాస్, వెంకట్రావు, రవికుమార్, నర్సింలు, సాజిద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడికిష్టపూర్‌లో ఘనంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి రథోత్సవం

**- 3 ఎకరముల ఆలయ భూమి పరిహారం ఇప్పించండి - శిథిలావస్థకు చేరిన ఆలయాన్ని పునర్ నిర్మించుకుందాం**



మార్కుకు మేజర్ న్యూస్ : మండలం లోని అంగడికిష్టపూర్ గ్రామంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి స్వామి రథోత్సవం శివనామ స్మరణతో భజన పాటలతో గ్రామంలోని పురవీధుల చుట్టూ శోభాయాత్ర నిర్వహించి అనంతరం దేవాలయం వరకు కార్యక్రమం నిర్వహించారు. ఉమామేశ్వర ఊరేగింపు ప్రతిమలకు గ్రామ ప్రజలు ఇంటికో రాగి బిందెల నీళ్లతో గంగ స్థానం చేయించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు గుండం పట్ల వెంకట నరసింహ శర్మ మాట్లాడుతూ సుమారు కాకతీయుల కాలంలో మన ఆలయాన్ని భక్తులతో నిర్మింప చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జరగబోయేటటువంటి సేవా కార్యక్రమాలు స్వామి వారి సేవలకు ఎలాంటి లోటు పాట్లు రాకుండా అప్పటి రాజుల కాలం నుండి జాగిరిదారులు, గ్రామ పెద్దలు ఏర్పాటు చేసినటువంటి స్వామివారికి సేవా కైంకర్యాల కోసం భూమిని ఇప్పించడం జరిగిందన్నారు. సుమారు మూడు ఎకరాల పైగా భూమి కొండపోచమ్మ ప్రాజెక్టులో పోయిందని దానికి పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని, అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆలయ భూమి పరిహారం అందజేస్తే శిథిలావస్థలో ఉన్న ఆలయం పునర్ నిర్మించుకోవడానికి అవకాశం ఉంటుందని వారు కోరారు. వచ్చేటటువంటి కాకతీయుల కాలం నాటి నుండి ప్రతి ఏటా స్వామి వారి పంచాయినిక బ్రహ్మోత్సవాలు ఐదు రోజులగా అంగరంగ వైభవంగా దిగ్విజయంతో జరుపుకుంటున్నామన్నారు. శివరాత్రి పర్వదినం మొదలుకొని గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ బల్లి శ్రీనివాస్, గ్రామ పెద్దలు, ఒక చక్కటి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని స్వామివారి సేవా కార్యక్రమాలు చేసుకోవాలనేది నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ కే మహేందర్ రెడ్డి, తాజా మాజీ గ్రామ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీ,ఆలయ కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, దుద్దెడ నర్సింలు, కుమ్మరి లక్ష్మణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా వీరశైవ మహాసభ అధ్యక్షుల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



సంగారెడ్డి మేజర్ న్యూస్: ఆల్ ఇండియా వీరశైవ మహాసభ అధ్యక్షులు పొగాకు రుద్రమదేవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ ప్రత్యేక సందర్భంలో మహాసభ ప్రధాన కార్యదర్శి వినియా పాటిల్, సంగారెడ్డి జిల్లా మహిళా కార్యనిర్వాహక అధ్యక్షులు అనిమిశెట్టి అన్నపూర్ణ, మఠం స్వాతి శివ శంకర్ లు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకలో రుద్రమదేవి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను ప్రశంసిస్తూ ప్రముఖులు మాట్లాడారు. వీరశైవ సమాజ అభివృద్ధికి ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలువురు మహిళా నాయకులు, సంఘ ప్రతినిధులు, వీరశైవ మహాసభ సభ్యులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకను మరింత ఘనంగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.

# విఠలేశ్వరుని దర్శించుకున్న

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద మండల పరిధిలోని ఎనాక్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఠలేశ్వర రుక్మిణి ఆలయంలో ఆదివారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బావుండదని ఆ విఠలేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ యువత అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పండరి, గ్రామ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, నాయకులు విట్టల్, పండరీ రెడ్డి, నాగిరెడ్డి, విట్టల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# భారత సామాజిక నిర్మాణంలోనే అసమానతలు

**- పెట్టబడిదారి ఉత్పత్తి విధానం సామాజిక సంబంధాలను ధ్వంసం చేస్తున్నది. - ఉపాధ్యాయులు మౌనంగా ఉండరాదు. - నిరంతర పోరాటమే సామాజిక క్రమాన్ని మార్చగలదు : ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ (ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్)చింతకింది కాశీం**




గజ్వేల్ మేజర్ న్యూస్ : టిపిటిఎఫ్ గజ్వేల్ జోన్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సు, బి.రాజులు జడ్పీహెచ్ఎస్ రిమ్మనగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఉద్యోగ విరమణ సభలో ముఖ్యఅతిథిలుగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు. ఈ సమావేశానికి జోన్ కన్వీనర్ జే.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ప్రొఫెసర్ (ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్)చింతకింది కాశీం సంక్షోభ కాలంలో మేధావుల పాత్ర అంశంపై మాట్లాడుతూ దేశంలో నేడు ప్రభుత్వాలు పాసింజం మాటున పనిచేస్తున్నాయని నియంతృత్వ ధోరణలను ఎదిరించాల్సిన అవసరం మేధావులపై ఉన్నదని, సంక్షోభ కాలంలో ఏటికి ఎదురీదైన మేధావులు ఎన్ని అణచివేతలు ఎదురైనా సమాజ శ్రేయస్సుకు పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. భారతదేశం అన్ని మతాలు, కులాలతో సమైక్యతతో కలగలిసిన ప్రజల నివాసమనిభారత దేశ ఉపాధ్యాయులు మేధావులు ప్రజల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ మేధావులు ప్రజలను చైతన్య పరుస్తూ ప్రభుత్వాలను అవసరమైనప్పుడు ప్రశ్నిస్తూ ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో టిపిటిఎఫ్ పాత్ర చాలా గణనీయమైనదని ఇక్కడి కార్యకర్తలు రాష్ట్రంలోని టిపిటిఎఫ్ కు ఆదర్శమని చెప్పారు. ఉపాధ్యాయులుగా మనం పేద పిల్లల విద్య అభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యను ప్రైవేటుపరం చేసే ఆలోచనలను , ప్రయత్నాలను మానుకొని ప్రభుత్వ పాఠశాలను మరింత బల పడేటట్లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు ప్రకాష్ రావు, ఏపీటీఎఫ్ పూర్వాధ్యక్షులు ఏ.నరసింహారెడ్డి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎ.రామచంద్రం,వై.అశోక్ కుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నరేందర్ జోన్ పరిధిలోని అధ్యక్షులు నాగరాజు, పర్వతం నరసయ్య ,గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు విద్యాసాగర్, రాజనర్సింహ, వెంకట్ గార్లు పాల్గొన్నారు సీనియర్ నాయకులు పి ఎల్లయ్య, దమ్మన్ మల్లయ్య, శంకర్, పరమేశ్వర్, జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు ఉగోరా అవార్డులు

- అత్యుత్తమ (అంద) విద్యార్థినికి ఉగోరా అవార్డు (నగదు పారితోషకం)
- మెరిట్ విద్యార్థిని కే. దివ్యకు అందజేసిన ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్
- మిర్యాలగూడలో బి కిరణ్‌కు నగదు బహూకరణ




కూకట్ పల్లి మేజర్ న్యూస్, ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల గోపాలరావు (ఉగౌరా) జన్మదినం సందర్భంగా ఇద్దరు మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషకానంద చేశారు. ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాలరావు (ఉగోరా) నగదు అవార్డులు అందజేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ చదువుతున్న బి.ఏ లో ఉత్తమ మార్కులు సాధించిన కే దివ్యకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ కళాశాల ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు పారితోషికానందించిన ప్రజా ఆలోచన వేదిక ను అభినందించారు. విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించినట్లయితే మరింతగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ సైన్స్ ఇన్చార్జ్ డాక్టర్ నాగుల వేణు మాట్లాడుతూ కంటి చూపు సరిగా లేకపోయినా సాధారణ విద్యార్థుల కంటే అత్యధిక మార్పులు సాధించిన కే దివ్య మిగతా విద్యార్థులు అందరికీ ఆదర్శం అన్నారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ గారు మాట్లాడుతూ ప్రజా ఆలోచన వేదిక గత 48 సంవత్సరాలుగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకుంటూ వస్తుందని అందులో భాగంగానే ఉత్తమ మార్కులు సాధించిన పేద విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉప్పల గోపాలరావు (ఉగోరా) పేరిట నగదును అందజేయడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తులో మా ప్రజా ఆలోచన వేదిక సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా



కళాశాల అధ్యాపక బృందం కే దివ్య ను ప్రత్యేకించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఆలోచన వేదిక సభ్యులు సముద్రాల కిరణ్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కరుణాకర్ అకాడమీ కోఆర్డినేటర్ సాయి కొండలు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఏ.వి శర్మ, అధ్యాపకులు జలీల్, ప్రవీణ్ రెడ్డి., పద్మా, మంజుల, , గోపాల్, డాక్టర్ లక్ష్మణ్, ఉషారాణి, దశమ్మ విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. **మిర్యాలగూడలో...** ఉప్పల గోపాలరావు స్వస్థలమైన మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన బి. కిరణ్ కు 5000 నగదు పారితోషకం అందించారు. కార్యక్రమ ంలో మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రేపాల శ్రీనివాస్, ప్రజా ఆలోచన వేదిక ప్రతినిధి పందిరి శేఖర్, అధ్యాపక బృందం మాధవి, జోత్న, జి సంధ్యారాణి, కే అరుణ, కే. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతాం

- యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలి
- ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ,




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై పోరాడుతామని, యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అన్నారు. ఆదివారం ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సమావేశం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ లోని లయన్స్ క్లబ్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ మాట్లాడుతూ,నేటి యువత రాజకీయాలకు రావాలని అన్నారు. ప్రస్తుతం దేశం లో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలకు తెరలేపుతున్నారు. ఈ తరుణంలో యువత కులాలు మతాలకు అతీతంగా ఐకమత్యంతో ఉండాలి, రాజకీయాలను,ధన రాజకీయాలను భూస్థాపితం చేస్తూ సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చారని,ఏడాదిలో 55,143 ఉద్యోగాలను మాత్రమే రేవంత్ ప్రభుత్వం భర్తీ చేసింది, రాష్ట్రంలో 1,91,126 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పీఆర్సీ కమిటీ నివేదిక ఇచ్చిందన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో 1.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని గత ప్రభుత్వం ప్రకటించింది. కానీ 40 వేల ఉద్యోగాల భర్తీకి మాత్రమే నోటిఫికేషన్లు విడుదలయ్యాయన్నారు. అటు కేంద్రంలో బీజేపీ ...రాష్ట్రంలో గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదన్నారు. హామీలను అమలు చేయకుండా తాత్సారం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులున్నా నియామకాలను మాత్రం చేపట్టకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయన్నారు. పాలకులు అనుసరిస్తున్న తీరుపై నిరుద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రచారార్భాటాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఉద్యోగాల భర్తీపై లేదన్న విమర్శలు వస్తున్నాయన్నారు. పేరుకు మాత్రమే జాబ్ క్యాలెండరు ప్రకటించిందని విమర్శించారు. యూత్ డిక్లరేషన్లో జాబ్ క్యాలెండర్ తో పాటు నిరుద్యోగ భృతి రూ. 4 వేలు ఇస్తామని ప్రకటించిందని, విద్య, ఉపాధి కల్పనకు యూత్ కమిషన్ను ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు. యూత్ కమిషను వెంటనే ఏర్పాటు చేయాలని, ఆ కమీషన్ కు 1000కోట్ల గ్రాంట్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రాయితీలతో నెలకొల్పిన పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం రిజర్వేషన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాన్ని అమలు చేయాలన్నారు. కోర్టు వివాదాలు,న్యాయ వివాదాలు లేకుండా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. విభజన హామీల అమలు కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి. ఉద్యోగాలు పొందలేని యువతకు ఆర్థిక సహకారం చేసేందుకు రూ.వెయ్యి కోట్లతో యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. హామీలను అమలు చేయాలని ప్రశ్నించే నిరుద్యోగులపై బీఆర్ఎస్ తరహాలోనే నిర్బంధాన్ని ప్రయోగించడాన్ని మానుకోవాలి లేదంటే యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. ఈ సెమినార్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కునుకుంట్ల శంకర్, లింగం రవి, వెంకటేశ్వర్లు, నానబాల రామకృష్ణ, టి.సత్య ప్రసాద్, శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, యుగంధర్ ,...రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.బాలకృష్ణ, ఎల్లంకి మహేష్, శ్రీనాథ్ రెడ్డి, మొగిలి లక్ష్మణ్, సురేందర్, షేక్ మహమూద్, రాజ్ కుమార్,శివకుమార్, చంద్రశేఖర్, చిరంజీవి,మానస్ కుమార్, మార్కపూరి సూర్య, మస్క సుధీర్లతో పాటు 25 జిల్లాల నుండి సభ్యులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకే బంగారును ఆన్‌లైన్‌లో డెలివరి చేస్తానంటూ అమాయకులను మోసగించిన నిందితుడి అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఎంతో చాకచక్యంగా వ్యవహారించి,పలువురు అమాయకులకు ఆన్‌లైన్‌లో మార్కెట్‌కన్న తక్కువ ధరకే బంగారును డెలివరి చేస్తానంటూ నిండా మోసగించిన ఓ నిందితుడిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్ డి.సి.పి. తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.... తాగుడుకు బానిసైన నిందితుడు సరూర్‌నగర్‌కు చెందిన జాలే చంద్రశేఖర్‌రెడ్డి (32),తన విలాసాలకోసం ఏకంగా మార్కెట్‌లో అధిక ధర పలుకుతున్న బంగారంను తాను ముంబాయినుంచి దిగుమతి చేసుకుని,ఆన్‌లైన్‌ద్వారా తక్కువ ధరకే బంగారాన్ని అందజేస్తానంటూ వెబ్‌సైట్‌లో ప్రకటన ఇచ్చాడు. ఈ ప్రకటననుచూసిన కోఠికి చెందిన 75ఏళ్ళ వృద్ధుడు,నిందితుడికి వాట్సాప్ కాల్ చేసి,పూర్తి వివరాలు తెలుసుకుని,బంగారంకోసం ఆర్డర్ ఇచ్చాడు. అందుకు నిందితుడు వేర్వేరు బ్యాంకుల పేరిట డబ్బులను అతని బ్యాంకు ఖాతాలో జమ చేయాలని సూచించాడు. నిందితుడి సూచన మేరకు గత ఏడాది డిసెంబర్ నెలలో 10 గ్రాములకు రూ. 50వేల చొప్పున, రూ.5లక్షల రూపాయలను వేర్వేరు బ్యాంకులద్వారా నిందితుడికి బదిలీ చేశాడు. అయితే నిందితుడు సకాలంలో బాధజతుడికి బంగారంను డెలివరి చేయలేకపోయాడు. దీంతో బాధితుడు నిందితుడికి వాట్సాప్ కాల్‌చేస్తే, క్రిస్టిమస్ పండుగలు ఉన్నందున,మరింత డబ్బులు చెల్లిస్తే, ఇంకా ఏక్కువ బంగారాన్ని డెలివరీ చేస్తానని,గత నెల 15వ తేదిన బాధితుడికి తెలిపారు. అందుకు బాధితుడు తిరిగి నిందితుడికి కాల్‌చేస్తే,సరియైన సమాధానం ఇవ్వకపోవడంతో, తాను నిండా మోసపోయానని భావించి, బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. సైబర్ క్రైమ్ పోలీసులు నిందితుడిమీద నిఘావేసి, ఏట్టకేలకు నిందితుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి మొబైల్ ఫోన్,సేవింగ్ బ్యాంక్ పాస్ బుక్కులను స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. ప్రసాద్‌రావు,ఎస్.ఐ. పి.వి.ఎస్. అభిషేక్,కానిస్టేబుళ్లు హెచ్. శేఖర్,జి. క్రాంతికుమార్‌రెడ్డిలు ఉన్నారు.

## వెల్లువెత్తిన ప్రజాభిమానం ... గజమాలతో సత్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా డివిజన్ నేతలు గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఆదివారం హిమాయత్ నగర్ డివిజన్ మైనారిటీ సెల్ సీనియర్ లీడర్ జాకీ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అఖిల్ లు వారి అనుచరులతో కలిసి సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికై డివిజన్ కు నగరంలో గొప్ప కీర్తిని సాధించి పెట్టారన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ ప్రజానేతలుగా ఎదుగుతున్న కార్పొరేటర్ దంపతులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందని కొనియాడారు. ఈ అవకాశంతో డివిజన్ మరింత ప్రగతి పథంలో నడిచేందుకు అవకాశం లభించిందని అన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో మరో మారు హిమాయత్ నగర్ డివిజన్లో మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులదే విజయమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోఠిలోని హస్మత్‌గంజ్‌లో భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ సమావేశం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః శ్రీరామ నవమి సామూహిక ఊరేగింపు నిర్వహణపై భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ కోఠిలోని హస్మత్ గంజ్‌లోకమిటీ ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం కమిటీ అధ్యక్షులు డా. భగవంత్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏప్రిల్,6వ తేదిన జరిగే శ్రీరామ నవమి శోభయాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో సభ్యులు రామారాజు,కరోడిమల్,మెట్టు వైకుంఠం,మహేంద్ర వ్యాస్,నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



కొండాపూర్ మేజర్ న్యూస్: చిన్నతనం నుండి ఒకే పాఠశాలలో చదువుకొని నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసుకుంటున్న వారంతా 15 ఏళ్ల తర్వాత తమ పాఠశాలలో కలుసుకొని ని ఒకరినొకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆదివారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 -2010వ సంవత్సర పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది . ఈ సందర్భంగా తమ పాఠశాల రోజులను గుర్తు చేసుకుంటూ సంతోషంగా ఆడిపాడారు. తమకు చదువు, ఆటలు నేర్పిన గురువులను పూల మాలలు, శాలువాలతో గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు .

## తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... తెల్లాపూర్ రోడ్డుపైనున్నటువంటి గుంతలను పుడుస్తూ మరియు రోడ్లను ఊడుస్తూ నిరసన తెలిపారు





రామచంద్రపురం మేజర్ న్యూస్ : గతంలో ఎన్నోమార్లు తెల్లాపూర్ లోని ప్రజలు రోడ్ల పైన కొచ్చి నిరసన తెలిపిన కూడా తూతూ మంత్రంగా సగం సగం పనులు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నటువంటి అధికారులకు మరియు నాయకులకు మరొక్క మారు ఈ నిరసన కార్యక్రమం ద్వారా తెల్లాపూర్ ప్రజల రోడ్లు పూర్తి చేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ వల్ల జరుగుతున్నటువంటి ఇబ్బందులను ఆ నిర్మాణ సంస్థ యొక్క పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని సత్వరమే పరిష్కరించాలని తెల్లాపూర్ నైబర్హుడ్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది వివిధ కాలనీలకు చెందిన వారు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమవుతాము.

## ఉచిత వైద్య శిబిరాలు పేదలకు అండ

### పేదలకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం





పటాన్ చేరు మేజర్ న్యూస్ : పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు అన్నారు, ఆదివారం చిట్కుల్ గ్రామంలో నీలం మధు సహకారంతో ఓ ప్రైవేటు హాస్పిటల్ మెడి స్టార్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా నీలం మదు మాట్లాడుతూ... గ్రామాలలో సామాన్యులకు ఉచిత వైద్య సేవలు చేయడం చాలా అభినందనీయమన్నారు ప్రస్తుతం కాలుష్యంతో, రసాయాలతో, పంటలను పండించడం కలుషిత, ఆహారం తీసుకోవడం వలన శరీరానికి తగిన వ్యాయామం, లేకపోవడం వలన అనేక వ్యాధుల భారిన పడుతున్న గ్రామల ప్రజల కొరకు హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపు ని నిర్వహిస్తున్నమని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి డాక్టర్ కిరణ్ ,మేనేజింగ్ డైరెక్టర్ లత ,డాక్టర్లు రష్మిక, శివ ,మోహన్ రెడ్డి ,సంతోష్, ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నారాయణరెడ్డి, వెంకటేష్, మల్లెపు వెంకటేష్, సుంకరి బుజ్జి, గౌరీ శంకర్, అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు ప్రాధాన్యత

- రిజర్వేషన్ ప్రాతిపదికన నామినేటెడ్ పోస్టుల భర్తీ - క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్టానానికి ఆధారాలతో ఫిర్యాదు
- ఎమ్మెల్యే కెసిఆర్ పట్టించుకోకున్నా గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత - సిసి రోడ్లు, మురికి కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు
- డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి





గజ్వేల్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి కష్ట కాలంలో పనిచేసిన ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని, అలాగే రిజర్వేషన్ ప్రాతిపదికన నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గౌరారం ఎస్సీ వాడలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అలాగే అక్కడే ఉన్న పేద ఎస్సి మహిళ ఇల్లు మంజూరీకి ప్రతిపాదించనున్నట్లు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కెసిఆర్ ఇక్కడి సమస్యలను పట్టించుకోకపోతుండడం దురదృష్టకరమని నిలదీశారు. అయినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి గజ్వేల్ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింప చేస్తామని అన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ పార్టీకి విధేయులై పనిచేయాలని, అయితే క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఆధారాలతో పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి రూ 5 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కార్యకర్తల కష్టసుఖాల్లో భాగమవుతుండగా, తాను నిరంతరం అందుబాటులో ఉంటున్నట్లు అన్నారు. అయితే కార్యకర్తలకు, ప్రజలకు ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తేవచ్చని, రాష్ట్రంలోనే ప్రాధాన్యత కలిగిన గజ్వేల్ నియోజకవర్గంపై అధిష్టానం ప్రత్యేక దృష్టి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మోహన్, మండల పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, నాయకులు గుండు నర్సింలు గౌడ్, భాను ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బోర్క నర్సింలు, పాశం వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, యాదగిరి గౌడ్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అందరినీ చల్లంగా చూడు తల్లి

- కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి : నీలం మధు ముదిరాజ్
- ఘనంగా పెద్దమ్మ తల్లి వార్షికోత్సవం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం మధు




పటాన్ చేరు మేజర్ న్యూస్ : సకల కోరికలు తీర్చే దైవం పెద్దమ్మ తల్లి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి వార్షికోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపించారు, నిర్వాహకులు నీలం మధు కు, ఘన స్వాగతం పలికి సత్కరించారు, ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆలయాల నిర్మాణం తో పాటు వార్షికోత్సవాలు నిర్వహించడం వల్ల గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో చిన్నంగి వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ రవికుమార్, తలారి వెంకటేశ్, మహేష్, ఉప్పరి కృష్ణ,యాదగిరి, ఎంపీ మాణిక్యరావు, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, బాబ్లు, ప్రవీణ్, ఉత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## వైదిక పాఠశాల భవనానికి భూమి పూజ చేసిన మంత్రి

మునిపల్లి మేజర్ న్యూస్ : దస్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని బుదేరా చౌరస్తాలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించనున్న వైదిక పాఠశాల భవన నిర్మాణానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దత్తగిరి మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి, వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ ఈ ప్రాంతంలో వైదిక పాఠశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంతకుముందు బర్దిపూర్ ఆశ్రమానికి సంబంధించిన జ్ఞాపకను మంత్రికి అందజేశారు. అనంతరం ఆంజనేయస్వామి దేవాలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సతీష్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు పాండు, మనోహర్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు రహీం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలతో ఇక్కట్లు...చిద్రం అవుతున్న బాల్యం

ప్రయాణికులకు ఇక్కట్లు, దారి పొడవునా దుమ్ము ధూళి

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని అన్నారం దోమడుగు, బొంతపల్లి, జంగంపేట, తదితర ప్రాంతాలలో ఇటుక బట్టీల వ్యాపారస్తులు ఇష్ట రాజ్యం ఏలుతున్నారు, ఏలాంటి సేఫ్టీ పాటించకుండా ఇష్ట రాజ్యాంగ- రోడ్డుపై - దుమ్ము, దూళి, బూడిద తో ప్రయాణికులకు నరకం చూపిస్తున్న వైనం, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో- గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,

**గ్రామాల ప్రజలు మాట్లాడుతూ...**

ఇటుక బట్టీలతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం జిన్నారం నుండి అన్నారం వెళ్లామంటే నరకం చూస్తున్నాం అని ప్రయాణికులు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.

**వాహనదారులు మాట్లాడుతూ...**

లక్షలు పెట్టి టెండర్లు వేస్తున్నారు రోడ్లు బాగు చేస్తున్నారు,అయినా రోడ్లు అన్ని గుంతల మయంగా మారిపోతున్నాయి, నిత్యం ఓవర్ లోడ్లతో టిప్పర్లలో మట్టి రవాణా కొనసాగుతుండడంతో ఉన్న రోడ్లన్నీ ధ్వంశమవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

చిన్నారులతో పనులు చేయిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యులు నిత్యం వావిలాల, జంగంపేట, అన్నారం, దోమడుగు ,గడ్డపోతారం ,ఇంద్రేశం, తదితర ప్రాంతాలలో బాల్యం బతుకులు ఛిద్రం అవుతున్నవి, బడికి పోవాల్సిన వయసులో బాధలు పెడుతున్న ఇటుకబట్టిల యాజమాన్యులు, ఇవన్నీ అధికారులకు పట్టవా అని గ్రామాల ప్రజలు ఎంత మొర్రో అని మొత్తుకున్న ఒక్కరు పట్టించుకున్న పాపను పోలేరని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రను వీడి బాల్యాన్ని బాధల నుండి రక్షించాలని గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.